

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 30 జూన్ 2025 4 పేజీలు


## పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభంతో

# మురిసిన ఇందూర్

- లంచానంగా ప్రారంభించిన అమిత్ షా
- పసుపు ఉత్పత్తులను పరిశీలించిన కేంద్ర హోంమంత్రి
- సీనియర్ నేత డీ. శ్రీనివాస్ విగ్రహం ఆవిష్కరణ

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం లంచానంగా ప్రారంభించారు. మధ్యాహ్నం హైదరాబాద్ (మిగతా 2లో)





# స్థానిక పోరుకు ప్రభుత్వం సిద్ధం

- పల్లెల్లో పండగ వాతావరణం
- రాజకీయ పార్టీలు, ఆశావహుల్లో మొదలైన సందడి
- బీసీ రిజర్వేషన్ల అమలుపైనే ఉత్కంఠ
- సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

## ఎన్నో ఏళ్ల కల...

# నెరవేరనున్న వేళ ..

- భీమ్‌గల్‌కి కోర్టు మంజూరు - హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**సూర్య,భీమ్‌గల్**

మండల ప్రజల ఎన్నో ఏళ్ల కళ నెరవేరనున్నది. భీమ్‌గల్ కి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువరించింది. జ్యుడీషియల్ ప్రథమ శ్రేణి కోర్టు ఏర్పాటు కోసం భీమ్‌గల్ మండల నాయకులు, న్యాయవాదులు, పాటు ప్రక్కన 4 మండలాల ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ప్రయత్నాలు చేస్తున్నారు. సివిల్,క్రిమినల్ కేసుల విషయంలో ఆర్మూర్ కోర్టుకి వెళ్లేందుకు న్యాయవాదులకు, పోలీసులు , కోర్టు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. దూరభారం, సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు.మండలంలో కోర్టు ఏర్పాటు చెయ్యాలని చాలా ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు భీమ్‌గల్ లో కోర్టు ఏర్పాటుకు అవిశ్యకత పై నివేదిక సమర్పించాలని 2023 సంవత్సరంలో ఆర్మూర్ కోర్టు కి ఆదేశాలు వచ్చాయి.భీమ్‌గల్ పరిధిలోని ఆరు మండలాల కలిపి 2500 కేసులో పెండింగ్ ఉన్నాయి.500 క్రిమినల్ కేసులు పెండింగ్ లో ఉంటేనే



కొత్తగా కోర్టు మంజూరు అవుతుంది కానీ భీమ్‌గల్ తో పాటు చుట్టూ మండలాల పరిధిలో అంతకన్నా ఎక్కువ కేసులు పెండింగ్ ఉండటం ,భీమ్‌గల్ మున్సిపల్ పట్టణం కావడంతో కోర్టు మంజూరు కి అన్ని అర్హతలు ఉండటంతో తెలంగాణ హైకోర్టు భీమ్‌గల్ కోర్టు మంజూరు చేసిందని న్యాయవాదులు గజ్జెల చైతన్య, సుర సురేష్ తెలిపారు.కోర్టుఏర్పాటుతో ప్రజలకు, కక్షిదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని,

(మిగతా 2లో)

## కుల సంఘాల అభివృద్ధికి

# తోడ్పాటు అందిస్తా

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**సూర్య- బిక్కనూర్**

కుల సంఘాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలం లోని సిద్ధి రామేశ్వర్ నగర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి గ్రామాలలో ఆయన సొంత నిధులతో నిర్మించిన పలు కుల సంఘ భవనాలను, పలు ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల సంఘాలు బలపడాలని ఉద్దేశంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు చేసిన పనులను ప్రారంభోత్సవం చేయడం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో కుల సంఘాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, ఆయా గ్రామాల బిజెపి అధ్యక్షులు, కుల సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 'స్థానిక' పోరుకు ప్రభుత్వం సిద్ధం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులతో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఎట్టకేలకు స్పష్టత వచ్చింది.ఇప్పటికే పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయ్యి 17 నెలల సమయం గడిచినా తిరిగి ఎన్నికలు నిర్వ హించని నేపథ్యంలో ఎట్టి పరిస్థితు ల్లో సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో రానున్న రెండు, మూడు నెలల కాలంలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో, ఆశావహుల్లో సందడి మొదలైంది.

**- పల్లెల్లో పడకేసిన పాలన..**

గ్రామ పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరగ్గా.. గతేడాది ఫిబ్రవరి 2 నాటికి పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. సుమారు ఏడాదిన్నర కాలంగా సర్పంచ్‌లు లేక గ్రామాల్లో పాలన బోసిపోయింది. సకాలంలో ఎన్నికలు చేపట్టకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం నిలిచిపోయి.. గ్రామాల్లో పెద్దగా అభివృద్ధి పనులు చోటుచేసుకోలేదు. చాలావరకు గ్రామాల్లో అత్యవసర పనులు మాత్రమే చేపట్టారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, డ్రెయినేజీ తదితర పనులు తప్పా మిగతా అభివృద్ధి పనులు, శాశ్వత సమస్యల పరిష్కారానికి చర్యలు కరువయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా తయారైంది. పాలకవర్గాలు లేకపోవడంతో వారి స్థానంలో నియమించిన ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకపోవడంతో గ్రామాల్లో పరిపాలన మందగించింది. దీంతో పూర్తి భారం పంచాయతీ కార్యదర్శులపైనే పడటంతో వారు సైతం ఏమీ చేయలేక చేతులేత్తేస్తున్న పరిస్థితి తలెత్తుతోంది.

**- వీడని సందిగ్ధం..**

స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా నిర్వహించాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముందుగా ఏ ఎన్నికలు నిర్వహిస్తారన్నది ఆసక్తిగా మారింది. ముందుగా పంచాయతీ ఎన్నికలా.. లేక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు చేపడుతారా.. అన్నదానిపై చర్చ మొదలైంది. అలాగే బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. దీంతో బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందా.. లేక పాత పద్ధతిలోనే నిర్వహిస్తారా.. అన్న దానిపై కూడా సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికన మాత్రమే ఓటర్ల జాబితా అందుబాటులో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన ద్వారా బీసీల జనాభా, ఓటర్ల డాటా కూడా అందుబాటులోకి వచ్చింది. ఒకవేళ బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆమోదం లభిస్తే అదనంగా బీసీ జనాభా డేటా బేస్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఇందుకు మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభంతో మురిసిన ఇందూర్

***(మొదటి పేజీ తరువాయి)***

చేరుకున్న ఆయన అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇందూర్‌కు వచ్చారు.అనంతరం పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పసుపు ఉత్పత్తులను పరిశీలించారు. కాంటేశ్వర్ కూడలిలో ఏర్పటు చేసిన మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే రైతు సభలో ప్రసంగించారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, జిల్లాల పసుపు రైతుల ఏళ్ల నాటి కల పలించింది. పసుపు మద్దతు ధర రూ. 15వేలు చెల్లించాలని, జాతీయ బోర్డు ఏర్పాటు చేయాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులు ఎన్నో పోరాటాలు చేశారు. 2019పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా



176 మంది రైతులు నామినేషన్లు దాఖాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సంఘటన దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది.ఆ



సమయంలోపసుపుబోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రంతాజాగా దాన్ని నెరవేర్చింది.

## పోచారంలో గ్రామ దేవతలకు బోనాల పండుగ

**- పోచారం గ్రామంలో బోనాల ప్రదక్షిణ నిర్వహిస్తున్న మహిళలు**

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలోని పోచారం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామదేవతలకు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. గ్రామ దేవతలు అయిన దుర్గమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, తదితర గ్రామదేవతలకు గ్రామస్తులంతా కలిసి అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలకు బోనా లు సమర్పించే కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, చేతిలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అమ్మవార్లకి దీపదూప నైవేద్యాలు సమర్పించి పూజ లు చేశారు. భాజా భజంత్రీల మధ్య జరిగిన ఈ పండుగలో పౌరాణిక శబ్దాలు మార్మోగాయి. ఆలయాల చుట్టూ బోనాల ప్రదక్షిణ నిర్వహించి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపం టలతో గ్రామ ప్రజలు చల్లగా జీవించాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బోనాల పండుగ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాపురావు, మాల్ తుమ్మెద సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఏముల కిరణ్, టేకులపల్లి మల్లారెడ్డి, ఏముల సంగమేశ్వర్, నరసింహారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైలు కింద పడి యువకుడు ఆత్మ హత్య

**సూర్య - మోపాల్,**

నిజామాబాద్ నగరం లోని ఎల్లమ్మగుట్టకు చెందిన జాదవ్ శివ తేజ (19) రైల్వే స్టేషన్ కు సమీపంలో రైలు కింద పడి ఆత్మ త్య చేసుకున్నట్లు రైల్వే ఎసై సాయిరెడ్డి తెలిపారు. స్టేషన్ మేనేజర్ చందన్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కన్నారు. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియరాలేదని అన్నారు.

## అత్యవసర నిమిత్తంపదవసారి రక్తదానం చేసిన వరుణ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలానికి చెందిన వరుణ్ మంతెన ఆదివారం రోజున ప్రమాదంలో ఉన్న పేషెంట్ కు అత్యవసరంగా రక్తం అవసరం రక్తదానం చేసినట్లు రెడ్ క్రస్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వరుణ్ రక్తదానం చేయడం ఇది పదవసారని తెలిపారు. వరుణ్ ఇది పదవ సారి రక్తదానం చేయడం జరిగింది. వరుణ్ చేసినందుకు ఐవీఎఫ్ సేవాదళ్ సభ్యులు ఆయనను అభినందించారు.

## బర్ల కాపరి మృతదేహం లభ్యం

**సూర్య మాక్లూర్**

ఆలూరు మండలం గుత్ప గ్రామనికి చెందిన మారిపెల్లి పెద్ద బాబాన్న శనివారం చెరువులో బార్ల కోసం వెళ్లి మునిగిపొగ సోమవారం మృతదేహం లభ్యమైందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.మృతుని భార్య గంగామణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్నో ఏళ్ల కల... నెరవేరనున్న వేళ .....

***(మొదటి పేజీ తరువాయి)***

ఇందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**చాలా సంతోషంగా ఉంది : నీలం రవి (సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు)**



భీమ్‌గల్ కి కోర్టు మంజూరు కావడం పట్ల చాలా సంతోషంగా ఉంది. కోర్టు కోసం నిరాతరం కష్టపడిన న్యాయవాదులకు,సర్వ సమాజ్ కమిటీ సభ్యులకు,వివిధ పార్టీల రాజకీయ నాయకులకు,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కి,మా ప్రాంత వాసి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు....

## విద్యారంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**సూర్య- బిక్కనూర్**



విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టిజివిపి జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ చెప్పారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన టిజివిపి రాష్ట్రస్థాయి సమావేశానికి ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల నుండి ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిజివిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సమీర్ ఖాన్, నాయకులు యోగేష్, నరేందర్ తదితరులు తరలి వెళ్లారు

## నేడు మండలానికి రానున్న ఎమ్మెల్యే..

**సూర్య- నవీపేట్**



సోమవారం ఉదయం 9 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరవుతారని తహసిల్దార్ వెంకటరమణ తెలిపారు. కల్యాణ లక్ష్మి 66, షాది ముబారక్ 20 మొత్తం 86 మంది లబ్ధిదారులకు రూ. 86.09 లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తన చేతుల మీదుగా చెక్కులను అందజేస్తారని అన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

**సూర్య- నవీపేట్**



మండలంలో గల శివతాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ దక్షిణ భారతదేశ ప్రాంతీయ ఆంగ్ల భాష శిక్షణ సంస్థ బెంగళూరు ఆధ్వర్యంలో 30 రోజుల శిక్షణను పొంది ఐదు రాష్ట్రాల నుంచి 170 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా, తెలంగాణ నుంచి 47 మంది పాల్గొన్నారు. అందులో 10 మంది ఉపాధ్యాయులు ఏ ప్లస్ గ్రేడ్ సాధించగా అందులో శివకుమార్ ఒకరు కావడం మండలానికే గర్వకారణమని, శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ఉపాధ్యాయుడు శివకుమార్ ని ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బందారి రాజశేఖర్, గోపాల్, యోగేష్, రాజు, ప్రకాష్, లక్ష్మణ్, ప్రశాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సమ్మేళనానికి బయలుదేరిన కమలదళం

**సూర్య- నవీపేట్**

జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించి పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన రైతు మహా సమ్మేళన సభను విజయవంతం చేయడానికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి సోమవారం రైతులతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత

**సూర్య నిజాంసాగర్**

గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిలు అన్నారు. ఆదివారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు యువజన కాంగ్రెస్ నాయకులకు పార్టీ బలోపేతం, యువతలో చైతన్యం పెంపు, మండలాల స్థాయిలో కార్యకర్తల సమన్వయం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలపడేలా తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో జరుపుకునే కార్యక్రమాల ప్రణాళికలపై చర్చించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ సమావేశాన్ని జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాతో పాటు నియోజకవర్గ స్థాయి కీలక నాయకులు, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జుక్కల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు,మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## జక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల వేడుకలు ఆషాడ మాసం

**సూర్య రాజంపేట**

రాజంపేట ఆదివారం ఆషాఢ మాసం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించే కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, చేతిలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అమ్మవారికి దీపదూప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. మేళతాళాల మధ్య జరిగిన ఈ పండుగలో పౌరాణిక శబ్దాలు మార్మోగాయి. ఆలయ ప్రాంగణంలో గ్రామ దేవతలకు మేకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రకృతి కోనేలో, చెట్ల నీడల మధ్య భక్తులు సంఘబంధంతో భోజనాలు చేశారు. సమూహ భోజన కార్యక్రమం భక్తిపూరిత వాతావరణాన్ని మరింత విశిష్టం చేసింది. ఈ వేడుకల్లో రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి, ఉపాధ్యక్షుడు గడ్డమీది యాదయ్య, సలహాదారు సల్లగారిగే నారాయణ, కోశాధికారి తలమడ్ల భూమయ్య, సభ్యులు తలమర్ల అంజవ్వ, గడ్డమీది లావణ్య, బకోల శివలక్ష్మి, సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో చేయూత...

**సూర్య - బాన్సువాడరూరల్**

ఏఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన జుక్కల్ మండలం పడంపల్లి గ్రామానికి చెందిన వాగ్మరి బాల రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆదివారం ఆయన కుటుంబాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ మరియు ఫౌండేషన్ నాయకులుపరామర్శించారు. అధైర్యపడవద్దు అని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తనవ ంతుగా ఐదువేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఫౌండేషన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే బాలరాజ్ చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.. కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఏఎస్ఆర్ ఫౌండేషన్ నాయకులు రోటే సాయిలు, బక్రె అనిల్, కాందేవార్ శ్రీకాంత్, నాగ్ నాథ్ తదితరులు ఉన్నారు.

## మన్‌కి బాత్‌లో ప్రధాని మోడీ వివిధ అంశాలపై ప్రసంగం ను వీక్షించిన బిజెపి నాయకులు..!

**సూర్య ఎల్లారెడ్డి**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం 123 ఎపిసోడ్ మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించారు అనేక అంశాలు పై మన్ కి బాత్ లో మోడీ ప్రసంగించారు ఆయన ప్రసంగం ఇలా కొనసాగింది అంతర్జాతీయ యోగా దినోత్సవం, పట్టు వస్త్రాలు, పరిశ్రమ ఆదరణ , ఆపరేషన్ సిందూర్, పరిశుభ్రత,మొక్కల పెంపకం నీటి నిల్వ సామర్థ్యం, స్వయం ఉపాధి అంశాలపై ప్రసంగించారు ప్రతి బూత్ కమిటీల అధ్యక్షుల తో కలిసి వీక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్ మాజీ , సర్పంచ్ బత్తిని, దేవందర్ ,పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి, రాజేష్ మండల అధ్యక్షులు,నరసింహులు మాజీ,ఎంపీపీ నక్క గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుచులకంటి, శంకర్, శ్రీను ఉపాధ్యక్షులు, వంగపల్లి, కాశీనాథ్ కోశాధికారి గజానంద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు, మ్యాథరి సుజాత శ్రీనివాస్, నాయకులు హరికృష్ణ, శ్రీనివాసు, రాజు , ప్రవీణ్ తో తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ గంజ్ లో టవర్ పై గడియారం ఏర్పాటు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ గంజ్ కూరగాయల మార్కె ట్ లో ఉన్న టవర్ లో గడియారం ఏర్పాటు చేశారు. కొన్నేళ్లుగా టవర్ లో గడియారం పాడై పోవటంతో పని చేయలేదు, టవర్ పై రకరకా ల మొక్కలు పెరిగి కళ హీనంగా మారింది.

## కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఇంద్రకరణ్ రెడ్డి

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి తనపై నమ్మకంతో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు.

## ఘనంగా ప్రారంభమైన బోనాల పండుగ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన ఆషాడపు మాసపు బోనాల పండుగ ఉత్సవాలలో భాగంగా ఆషాడ మాసపు తొలి ఆదివారం సందర్భంగా మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల పండు గను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బోనాలను డప్పు చప్పుల మధ్య పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగిం పుగా మహంకాళమ్మ, భూలక్ష్మమ్మ ఆలయానికి తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బల్యాల రేఖ సుదర్శన్, మున్నూరు కాపు సంఘల అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

**-అఖిలపక్ష నాయకులు**

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ స్థలానికి సంబంధించిన హద్దులను ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు తొలగించడంతో, విషయం తెలుసుకున్న పట్టణ అఖిలపక్ష నాయకులు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, పట్టణ మాజీ సర్పంచ్ లు తునికి వేణు, మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన రెడ్డి, అఖిల పక్ష నాయకులు అంబల్ల మల్లేశం, సరస్వతి ప్రభాకర్, సాజిద్, వెంకట సుబ్బారావు, డప్పు రవి, నీల ఆంజనేయులు, ఉప్పరి సాయిలు, గంగాల రవీందర్, నర్మాల రామచంద్రం, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య - మోపాల్**

ప్రభుత్వ ఉపాధ్యాయుల నుంచి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ-2025 అవార్డులకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యత, ఆసక్తి, ఉన్న వారు http:/nationalawardstoteach-ers.educa tion.gov. in వెబ్ సైట్ లో జులై 13 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎస్‌హెచ్‌ఓను కలిసిన సీనియర్ జర్నలిస్టులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నూతనంగా కామారెడ్డి ఎస్ హెచ్ ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నరహరి కి కామారెడ్డి సీనియర్ జర్నలిస్టులు ఈ వెంకటేశ్వర్లు సిద్ధిరాములు. సంఘరాజు. రాములు. వెంకటరమణ. ఐలేని రాజు. తదితరులు సిఐని కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా సిఐ నరహరికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రజలు మరియు . ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల. కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు

## రాజంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటన...

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంతో పాటు పొందుర్తి, తలమడ్ల శివాయిపల్లి, పెద్దపల్లి,ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాల్లో సోమవారం తన సొంత నిధులతో నిర్మించిన వివిధ కుల సంఘాల భవనాలను సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రారంభిస్తారని రాజంపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్యటనను మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయా కుల సంఘ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు..

## ప్రమాదవశాత్తుగా బైక్ పై నుండి పడి ఒకరి మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నుండి నిజామాబాద్ రహదారిపై కల్వరాల దగ్గర పెట్రోల్ పంపు వద్ద సొంతగా బైక్ నడుపుతూ ప్రమాదవశాత్తుగా పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి హైవే పెట్రోలింగ్ వారు వారి మొబైల్ వ్యాన్ లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తీవ్రంగా గాయపడిన భత్తుల రామచంద్రం తీసుకొని వచ్చారు. చికిత్స నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేస్తుండగా అంతకుముందే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించా రు.మృతుని వివరాలు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన వ్యక్తిగా వెంకటయ్య కుమారుడు బత్తుల రామ చంద్రం (48) వ్యవసాయ జీవనాధారం గా జీవనం సాగించేవాడని వ్యక్తిగత పనుల నిమిత్తం కల్వరాల వెళ్లినట్లు సమాచారం దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఆస్పత్రి పోలీసులు తెలిపారు.

## ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

**సూర్య- నవీపేట్**




జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డును కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున నుంచే వామపక్ష నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమిత్ షా కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేని మమ్ములను అరెస్టు చేయడం నిరంకుశ చర్యగా అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాటి 1975 జూన్ 25న ప్రకటిత ఎమర్జెన్సీని ఇందిరాగాంధీ పెట్టిందని, అర్ధరాత్రి అరెస్టు చేయడం అప్రకటిత ఎమర్జెన్సీగా మేము భావిస్తున్నామని, ఇది ఎమర్జెన్సీ కంటే ఎక్కువ ప్రమాదకరంగా మారిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషకరమైనప్పటికీ ఎన్నిసార్లు ప్రారంభిస్తారని నిలదీశారు. ఎన్నిసార్లు ప్రారంభించిన విధివిధానాలు ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నామన్నారు. మతోన్మాద ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందునే అమిత్ షా భయభ్రాంతులకు గురై మమ్ములను అరెస్టు చేయించారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పెద్ది వెంకట్రాములు, సుధాకర్, బోడా అనిల్, కమల్ బాయ్, మల్లేష్, గణేష్, నాయక్ వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్ తదితరులు ఉన్నారు.